VARTHA 2.7.2006.

# కంటిచూపుపై శ్రద్ధ అవసరం

రాజమండ్రి అర్బన్, జూలై 2, ప్రభాతవార్త

బాల్యం నుంచే కంటిచూపు విషయంలో తగిన శ్రద్ధ చూపాలని స్థానిక గౌతమీ నేత్రాలయం చంటిపిల్లల నేత్రశస్త్ర చికిత్స నిపుణురాలు డాక్టర్ కె మాధవి హితవు పలికారు. ఇటీవల ఏలేశ్వరం వాసులకు ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు స్థానికంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక కోరుకొండ రోడ్డులోని గౌతమీ నేత్రాలయంలో వారికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మన రాజ్‌కుమార్ చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె మధు, కోశాధికారి ప్రసాద్, ఏలేశ్వరం వాసులు పాల్గొన్నారు.



గౌతమీ నేత్రాలయంలో నేత్ర శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న చాంబర్ అధ్యక్షుడు బొమ్మన రాజ్‌కుమార్

ANDHRA JYOTHI
2.7.2006.

# రోగులకు మందుల పంపిణీ



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న చాంబర్ అధ్యక్షుడు బొమ్మన రాజ్‌కుమార్

రాజమండ్రి సిటీ, జులై 2(ఆన్‌లైన్): ఇటీవల ఏలేశ్వరంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుని శస్త్రచికిత్సలు అవసరమైన 78 మందికి ఆపరేషన్లు నిర్వహించి ఆదివారం స్థానిక గౌతమీ నేత్రాలయంలో మందులు పంపిణీ చేశారు. గౌతమీ నేత్రాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఛాంబర్ అధ్యక్షుడు బొమ్మన రాజ్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొని మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటివైద్యనిపుణురాలు కె మాధవి, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె మధు, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.